క్లుప్తంగా

నేడు గడప గడపకూ మన ప్రభుత్వం

పెనగలూరు : మండలంలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం (నేడు) జరుగనున్న నేపథ్యంలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ చైర్మన్ కొండూరు అజయ్ రెడ్డిలు హాజరుకానున్నట్లు వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కేతా చక్రపాణి తెలిపారు. ఈటమాపురం పంచాయతీ మూగవారిపల్లి గ్రామం నుంచి ప్రారంభంకానున్న కార్యక్రమంలో వీరు పాల్గొంటారన్నారు. నాయకులు, అధికారులు, ప్రజలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

పోలీసుల కౌన్సెలింగ్

ఒంటిమిట్ట : ఒంటిమిట్ట పోలీసు స్టేషన్ పరిధిలో చెడునడత కలిగిన వ్యక్తులకు సోమవారం పోలీసు స్టేషన్‌లో కౌన్సెలింగ్ ఇచ్చినట్లు సీఐ పురుషోత్తంరాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు పాల్పడకుండా సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ మధుసూదన్‌రావు, పోలీసులు పాల్గొన్నారు.

వలంటీర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

పుల్లంపేట : మండల వ్యాప్తంగా నాలుగు వలంటీర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఎంపీడీఓ రఘురాం తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 13వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. 20వ తేదీ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని తెలియజేశారు.

చెరువులు, కుంటల పూర్తి వివరాలివ్వండి

ఓబులవారిపల్లె : మండలంలోని చెరువులు, కుంటలను పరిశీలించి పూర్తిస్థాయిలో నివేదికలు ఇవ్వాలని తహసీల్దార్ పుల్లారెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఏఎస్ఓ ప్రసాద్ వీఆర్‌ఓలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ పుల్లారెడ్డి మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మండలంలోని చెరువులు, కుంటలను పరిశీలించి వాటి పూర్తిస్థాయి వివరాలు, నివేదికలు సిద్ధం చేయాలని ఆదేశించారన్నారు. అనంతరం స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి అర్జీలను తహసీల్దార్ పుల్లారెడ్డి స్వీకరించారు. సర్వే డీటీ రామ్మోహన్, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

కంటి అద్దాలు పంపిణీ



అద్దాలను అందిస్తున్న వైద్యులు

సంబేపల్లె : మండల పరిధిలోని దుద్యాల పంచాయతీలో సోమవారం వైఎస్సార్ కంటి వెలుగు కార్యక్రమాన్ని వైద్యుడు సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురికి కంటి పరీక్షలు నిర్వహించి కంటి లోపం ఉన్న వారికి అద్దాలను అందజేశారు. అనంతరం రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.


సక్రమంగా ఓటరు నమోదు



మాట్లాడుతున్న తహసీల్దార్ పుల్లారెడ్డి

రామాపురం : ఓటరు నమోదు సక్రమంగా నమోదు చేయాలని బీఎల్‌ఓలు, వీఆర్‌ఓలకు తహసీల్దార్ అరవింద్ కిషోర్ సూచించారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో ఓటరు నమోదు కార్యక్రమంలో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఓటరు నమోదు చేసి అనర్హులను తొలగించాలన్నారు. బూత్ స్థాయి అధికారులు ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా సక్రమంగా ఓటు నమోదు ప్రక్రియను నిర్వహించాలన్నారు. వీఆర్‌ఓలు పర్యవేక్షణలో బీఎల్‌ఓలు ఓటరు జాబితాను పరిశీలించి సక్రమంగా ఓటరు నమోదును చేసే విధంగా చూడాలన్నారు.

ప్రమాణస్వీకారం



బాధ్యతలు స్వీకరించిన భాస్కరాచారి

గాలివీడు : ఏపీ వడ్రంగి అసోసియేషన్ హెచ్195 అమరావతి నూతన కార్యవర్గ సమావేశాన్ని అసోసియేషన్ వ్యవస్థాపకుడు వేముల కన్నప్రసాద్ ఆధ్వర్యంలో సోమవారం విజయవాడలో నిర్వహించారు. కులమతాలకు అతీతంగా ఆంధ్రప్రదేశ్‌లోని 26 జిల్లాల కార్పెంటర్ సోదరులందరూ కలిసి ఏకగ్రీవంగా సభ్యులను ఎన్నుకున్నారు. వడ్రంగి రాష్ట్ర కార్యదర్శిగా అన్నమయ్య జిల్లా గాలివీడు మండలంకు చెందిన భాస్కరాచారి (సింగపూర్ ఆచారి)ని, అలాగే మొత్తం 26 జిల్లాల నుండి సభ్యులను ఎన్నుకొని వివిధ రకాల పదవులను కేటాయించారు. ప్రతి ఒక్కరూ ఒకే తాటిపై నడవాలని కార్మికుల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేస్తూ ప్రమాణ స్వీకారం చేశారు.

పేదల ఆర్థికాభివృద్ధికి మళ్లీ జగనే రావాలి

- ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంపై దిశానిర్దేశం
- ఎమ్మెల్యే మేడా, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి



రాజంపేట టౌన్: కార్యక్రమానికి సంబంధించిన కిట్‌ను అందజేస్తున్న ప్రజా ప్రతినిధులు

రాజంపేట టౌన్ : పేదల ఆర్థికాభివృద్ధి చెందాలంటే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి, జెడ్పీ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి, పరిశీలకుడు కృష్ణమూర్తి తెలిపారు. పట్టణంలోని తోట కళ్యాణ మండపంలో సోమవారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో పట్టణ, గ్రామీణ ప్రాంతాలకు చెందిన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జెడ్పీ చైర్మన్, ఎమ్మెల్సీలు మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో చేపట్టని విధంగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను మన రాష్ట్రంలో జగన్ చేపడుతున్నారు. ప్రజలకు జగన్ చేస్తున్న మేలును వారికి వివరించి చెబితే వచ్చే ఎన్నికల్లో 175కు 175 సీట్లు సులువుగా సాధించవచ్చని తెలిపారు. అందువల్ల ప్రజలపై జగన్ పెట్టుకున్న నమ్మకం నిజం కాగలదని తెలిపారు. నాలుగున్నర సంవత్సరాల వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో రాజంపేట నియోజకవర్గానికి వివిధ సంక్షేమ పథకాలకు, అభివృద్ధికి రూ.1500 కోట్లు ఖర్చు చేసినట్లు గుర్తు చేశారు. ఎన్నికలకు తక్కువ సమయం ఉన్నందున పార్టీ శ్రేణులు జగన్‌ను మళ్లీ సీఎం చేసుకునేందుకు సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రతి కార్యకర్త వద్ద పార్టీ మా నమ్మకం నువ్వే జగన్ బ్రోచర్ ఉండాలన్నారు. అందులో 2014వ సంవత్సరంలో జరిగిన ఎన్నికల్లో చంద్రబాబునాయుడు హామీలు ఇచ్చి అమలు చేయకుండా ఎలా మోసం చేశాడో, 2019వ సంవత్సరంలో జగన్ ఇచ్చిన హామీలను ఎలా నెరవేర్చాడు అన్న తేడాతో వివరాలు ఉన్నాయని వాటిని ప్రజలకు కూలంకుషంగా వివరించాలన్నారు. అప్పుడు ప్రజలు రాష్ట్రానికి జగన్ ఆవశ్యకత ఎంత ఉందో తెలుసుకోగలరని చెప్పారు.

ఎమ్మెల్యేగా గెలిచేందుకే ప్యాకేజీ స్టార్ పొత్తులు

ప్యాకేజీ స్టార్ పవన్ కల్యాణ్ పార్టీ పెట్టి 14 సంవత్సరాలైనా ఏ నియోజకవర్గంలోనూ జెండా మోసే కార్యకర్త లేడన్నారు. పవన్‌కల్యాణ్ ఎమ్మెల్యేగా గెలిచేందుకు తెలుగుదేశం పార్టీ సహకారం కోసం ఆ పార్టీతో పొత్తుపెట్టుకున్నాడని వారు ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అన్ని పార్టీలు కలిసి ఎన్నికుట్రలు పన్నినా వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఘనవిజయం సాధించి జగన్ మళ్లీ సీఎం కావడం తథ్యమని తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందకు కావాలి కిట్‌ను పార్టీ మండల అధ్యక్షుడు బొల్లినేని రామ్మోహన్‌నాయుడుకు అందజేశారు. తొలుత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాస్‌రెడ్డి, పరిశీలకులు కృష్ణమూర్తి, జేసీఎస్ ఇన్‌ఛార్జ్‌లు వడ్డే రమణ, గంగిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవి, చొప్పా ఎల్లారెడ్డి, కొండూరు శరత్‌కుమార్‌రాజు, డి.భాస్కర్‌రాజు, ఎస్.ఈశ్వరయ్య, మిర్యాల సురేఖ, సుజాత, సత్యాల రామకృష్ణ, దాసరి పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

హుండీ ఆదాయం లెక్కింపు

సిద్దవటం : మండలంలోని వంతాటిపల్లె గ్రామ సమీపంలోని లంకమల్ల అభయారణ్యంలో వెలసిన శ్రీ నిత్యపూజ స్వామి హుండీ ఆదాయం రూ. 42,225 వచ్చిందని ఆలయం ఈఓ మోహన్‌రెడ్డి అన్నారు. లెక్కింపు ప్రక్రియలో దేవాదాయ, ధర్మాదాయ శాఖ పర్యవేక్షణాధికారులుగా రాజంపేట ఇన్స్‌పెక్టర్ చాపల శివయ్య, ఆలయ చైర్మన్ పాటూరి కొండారెడ్డిలు వ్యవహరించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది చంద్ర, భక్తులు పాల్గొన్నారు.

ఘర్షణపై కేసు నమోదు

గాలివీడు : చీమలచెరువు గ్రామం కమాలమర్రికి చెందిన కానాల రామ్మోహన్‌రెడ్డి, కానాల సాంబశివారెడ్డిలు గ్రామం పొలం వద్ద సోమవారం ఘర్షణ పడ్డారు. దీంతో సాంబశివారెడ్డి, రామ్మోహన్‌రెడ్డిలపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

టమాట బాక్సు రూ.700

ములకలచెరువు : స్థానిక వ్యవసాయ మార్కెట్‌యార్డులో టమాట ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయి. సోమవారం మార్కెట్‌కు వచ్చిన నాణ్యమైన 30 కేజీల టమాట బాక్సు రూ.600 నుంచి రూ. 700 వరకు పలికాయి. ప్రతి రోజూ ఇక్కడి నుంచి 20 లారీల టమాటాలు ఎగుమతి అవుతున్నట్లు మండీ యజమానులు తెలిపారు.

మహిళల సాధికారతకు మంచి అవకాశం

జాబ్‌మేళాలను సద్వినియోగం చేసుకోవాలన్న అధికారులు



ఇంటర్వ్యూలకు హాజరైన మహిళా అభ్యర్థులు

సిద్దవటం : మండల కేంద్రంలోని మండల సమాఖ్య కార్యాలయంలో సోమవారం ఉదయం జరిగిన జాబ్‌మేళాకు 80 మంది అభ్యర్థులు హాజరయ్యారని ఏరియా కో–ఆర్డినేటర్ వేణుమాధవ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఉపాధి కల్పన, వ్యవస్థాపక అభివృద్ధి సంస్థ వారి ఆధ్వర్యంలో కొప్పర్తిలోని డిక్సన్ కంపెనీలో మహిళా అభ్యర్థులకు ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతులు(మహిళలకు) ఎంతో ఆర్థిక పురోభివృద్ధి తోడ్పడుతుందని చెప్పారు. మండల ప్రత్యేకాధికారి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ మహిళల సాధికారతకు మంచి అవకాశమని ఈ ఉద్యోగాలు మహిళలకు ఎంతో ఉపయోగకరమని ఆయన వ్యాఖ్యానించారు. ఎండీఓ జవహర్‌బాబు మాట్లాడుతూ కంపెనీ ప్రతినిధులే మీ దగ్గరకు వచ్చి ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నారన్నారు. ప్రతి మహిళ ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలని కోరారు. కార్యక్రమంలో డీపీ ట్రైనీ పృథ్వీ, డిక్సన్ కంపెనీ ప్రతినిధి అశోక్, స్త్రీ నిధి ఏపీఎం నరసింహులు, వెలుగు ఏపీఎం వెంకటేష్, సీసీలు, ఇంటర్వ్యూలకు హాజరైన మహిళా అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

రాజన్న బాటలో జగనన్న పాలన



వైఎస్ఆర్ ఘాట్ వద్ద ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు

నందలూరు (రాజంపేట) : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి బాటలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలన సాగిస్తూ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని ఆడపూరు ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ గులాం హుస్సేన్, టంగుటూరు మైనార్టీ నాయకులు షేక్ షావల్లిలు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఆడపూరు గ్రామానికి చెందిన మైనార్టీలు ఇడుపులపాయలోని వైఎస్ఆర్ ఘాట్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలనలో ప్రజల అభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారన్నారు. అదే స్ఫూర్తితో ఆయన కుమారుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మరింత చేరువగా వలంటీర్లను, సచివాలయాలను ఏర్పరిచి మంచి పాలన సాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో షేక్ అక్బర్, షేక్ అబ్దుల్ లతీఫ్, షేక్ ఇబ్రహీం, షేక్ అహ్మద్, షేక్ కలీం, హరి, షేక్ లిల్లీలు పాల్గొన్నారు.

‘విశాఖ ఉక్కు’ ప్రైవేటీకరణను ఆపాలి



నిరసన వ్యక్తం చేస్తున్న కార్మికులు

రాయచోటి అర్బన్ : విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు పాలకులు వెంటనే ఆపాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ.రామాంజులు డిమాండ్ చేశారు. సోమవారం రెవెన్యూ కాంప్లెక్స్ పరిధిలోని అంబేడ్కర్ చిత్రపటం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు ఆపాలంటూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కును ప్రైవేటీకరించవద్దంటూ పోరాటం మొదలెట్టి వెయ్యి రోజులు పూర్తవుతున్న సందర్భంతోపాటు న్యూస్ క్లిక్ యజమాని ప్రబీర్ పురకాయస్త, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ అభిజిత్ చక్రవర్తిలను అరెస్టు చేయడాన్ని ప్రజాతంత్ర వాదులందరూ ఖండించాలన్నారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మీడియా రంగంపై ఆంక్షలు పెరిగిపోయాయంటూ విమర్శించారు. న్యూస్‌క్లిక్ ప్రతినిధులతో పాటు మరో 16మంది మీడియా ప్రతినిధుల మీద ఉపా చట్టం కింద కేసులు బనాయించడం ఘోరమైన చర్యగా ఆయన అభివర్ణించారు. జర్నలిస్టులు నేరమంతా గత సంవత్సరం జరిగిన రైతు ఉద్యమాన్ని ప్రపంచానికి తెలియజేయడమే అన్నారు. ప్రపంచంలోని 180 దేశాలలో మన దేశం మీడియా స్వేచ్ఛలో 161వ స్థానంలో ఉందన్నారు. విశాఖ ఉక్కుపరిశ్రమ ప్రైవేటీకరణ ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికులకు తీరని ద్రోహం చేస్తున్నాయన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నేతలు చెన్నయ్య, రాంబాబు, మాధవయ్య, వెంకటరమణతో పాటు పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలి



లక్కిరెడ్డిపల్లె: మహిళలకు సబ్సిడీ కుట్టుమిషన్లు అందజేస్తున్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి



రాయచోటి: వైఎస్సార్ విగ్రహానికి నివాళి అర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు

లక్కిరెడ్డిపల్లె : మహిళలు స్వయం శక్తితో ఆర్థికంగా ఎదగాలని, అందుకు టైలరింగ్ ఎంతో దోహదపడుతుందని అన్నమయ్య జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం మండలంలోని స్థానిక ఎంపీడీఓ సభా భవనంలో రూరల్ కింగ్‌డమ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ వారి సౌజన్యంతో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, మాజీ ఎంపీపీ రెడ్డయ్యల అధ్యక్షతన మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సంస్థ ఆధ్వర్యంలో మహిళలకు ఉచితంగా శిక్షణ ఇప్పించి, అనంతరం వారికి 50 శాతం సబ్సిడీతో కుట్టు మిషన్‌లను అందించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం మహిళలు అన్ని రంగాలలో రాణించేందుకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నారన్నారు. అందులో భాగంగా టైలరింగ్‌పై ఆధారపడి జీవనం సాగిస్తున్న మహిళలకు ప్రభుత్వం ప్రతి ఏడాది రూ. 10 వేలు నగదును మహిళల ఖాతాలలో వేయడం జరుగుతోందన్నారు. లక్కిరెడ్డిపల్లెకు చెందిన శ్రీ కనకదుర్గ లేడీస్ టైలర్ షాపు వారు టైలరింగ్‌పై మూడు నెలలు ఉచితంగా శిక్షణ ఇస్తారన్నారు. శిక్షణ పూర్తయ్యాక టైలరింగ్ సర్టిఫికెట్ పొందవచ్చన్నారు. ఆర్గనైజేషన్ వారు ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి, ఎంపీపీ సుదర్శన్ రెడ్డిని దుశ్శాలువాతో సత్కరించి మెమెంటోలు అందజేశారు. కార్యక్రమంలో కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, ఉప మండలాధ్యక్షుడు సమరసింహారెడ్డి, సర్పంచ్‌లు రమణయ్య, వెంకటనారాయణ రెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ లక్ష్మినారాయణ, ఎంపీటీసీ దస్తగిరి, జగన్‌మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు, ఉప సర్పంచ్‌లు రాజారెడ్డి, సంజీవరెడ్డి, రవి ఆచారి, మైనార్టీ నాయకులు జాకీర్, గోరా, చాన్ బాషా, ఖాజా, బాబ్‌జాన్, సాహెబ్, అబ్దుల్ నబీ, రూరల్ కింగ్‌డమ్ ఆర్గనైజర్ చైర్మన్ రాధాకృష్ణ, సిబ్బంది మురళీకృష్ణ, హరినాథరెడ్డి, గంగయ్య, పరశురాం, అనంతరాజు, మహిళలు పాల్గొన్నారు.

సుభిక్ష పాలనకు ప్రజా సంకల్పయాత్ర ఓ మేలి మలుపు

రాయచోటి : ఆరు సంవత్సరాల క్రిందట ప్రజా నాయకుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజా సంకల్ప యాత్ర రాష్ట్ర ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి ఓ మేలి మలుపుగా నిలిచిందని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి అన్నారు. జగనన్న ప్రజా సంకల్ప యాత్రకు ఆరు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాయచోటి వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి స్థానిక ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలతో కలిసి దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యాలయ ఆవరణలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఫయాజ్ బాషా, జెడ్పీటీసీ వెంకటేశ్వరరెడ్డి, వైఎస్సార్‌సీపీ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు బేపారి మహమ్మద్ ఖాన్, కౌన్సిలర్లు ఆసిఫ్ అలీఖాన్, కొలిమి ఛాన్ బాషా, ఫయాజ్ అహ్మద్, షబ్బీర్, రియాజ్, జయన్న నాయక్, భాస్కర్, జానం రవీంద్ర యాదవ్, సుగవాసి ఈశ్వర్ ప్రసాద్, సుగవాసి శ్యామ్, బిసి సెల్ విజయభాస్కర్, జీఎండీ రఫీ, ఇర్ఫాన్, ఇమ్రాన్, ఇర్షాద్, నవరంగ్ నిస్సార్, నేలపాటి వెంకటేష్, మాజీ కో–ఆప్షన్ సభ్యులు జాఫర్ అలీఖాన్, హసన్ బాషా, వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు గువ్వల బుజ్జిబాబు, జావీద్, అమీర్, పాదలపల్లె గోపాల్ రెడ్డి, మూసా, నవాజ్ క్రిష్, కో–ఆప్షన్ హజరత్ ఖాదర్ వలి, బిసి నాయకులు రఘు తదితరులు పాల్గొన్నారు.

రెండవ విడతలో 42 అక్రిడేషన్లు

రాయచోటి : మీడియా సంస్థలలో పనిచేస్తున్న అర్హులందరికీ అక్రిడేషన్ కార్డులు మంజూరు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ తెలిపారు. జిల్లా కలెక్టర్ గిరీషా పీఎస్ అధ్యక్షతన కలెక్టరేట్‌లోని మినీ వీసీ హాల్‌లో సోమవారం మధ్యాహ్నం 2023 అక్రిడేషన్ల జారీపై జిల్లా మీడియా అక్రిడేషన్ కమిటీ రెండవ సమావేశాన్ని నిర్వహించారు. నిబంధనల ప్రకారం సమర్పించిన ప్రతి ఒక్కరికీ అక్రిడేషన్ కార్డు మంజూరు చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ మేరకు జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాలలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులకు, పిరియాడికల్, ఫ్రీలాన్సర్స్, వెటరన్ పాత్రికేయులకు రెండో విడతలో 42 మందికి అక్రిడేషన్లు మంజూరు చేసినట్లు తెలిపారు. వీరికి త్వరలోనే కార్డులు మంజూరు చేస్తామన్నారు.

అర్జీదారులకు ఉచిత భోజనం

రాయచోటి టౌన్ : అన్నమయ్య జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయానికి వచ్చే అర్జీదారులకు రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఉచితంగా భోజనం అందించారు. ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమం ప్రారంభమై 40 వారాలు పూర్తి చేసుకుంది. అర్జీదారులకు రుచికరమైన భోజనం అందించాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

అవినీతి అధికారులపై చర్యలు తీసుకోండి

రాయచోటి అర్బన్ : ప్రభుత్వ విధుల నిర్వహణలో వాహనాలను వినియోగించుకునే అంశంలో అవినీతి, అక్రమాలకు పాల్పడుతూ ప్రభుత్వ నిధులను కాజేస్తున్న జిల్లాలోని అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి మండెం సుధీర్‌కుమార్ స్పందనలో జేసీ ఫర్మాన్ అహమ్మద్‌కు విన్నవించారు. జిల్లాలో పలు హోదాలలో ఉన్న అధికారులకు ప్రభుత్వం వాహనాలను సమకూర్చాల్సి ఉందన్నారు. ప్రభుత్వం సమకూర్చని పక్షంలో ప్రైవేటు వాహనాలను అద్దె ప్రాతిపదికన వినియోగించుకునే అవకాశం ఉందన్నారు. ఈ అవకాశాన్ని ఆసరాగా తీసుకున్న జిల్లాలోని కొందరు అధికారులు తమ స్వంత వాహనాలు, బంధువులు, మిత్రుల వాహనాలను వినియోగించుకుంటూ ప్రభుత్వం ఇచ్చే అద్దెలను, ఇతర అలవెన్స్‌లను కాజేస్తున్నట్లు ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తగు చర్యలు తీసుకోవాలంటూ జేసీకి విన్నవించారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా కోశాధికారి రెడ్డి సుధాకర్, నేత శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



క్రీడాకారులను అభినందిస్తున్న శరత్‌కుమార్‌రాజు

రాజంపేట : ఇటీవల జరిగిన ఎస్జీఎఫ్ ఆటల పోటీలలో శాన్వి విద్యార్థులు ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. సోమవారం వారిని తన కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నేత కొండూరు శరత్ కుమార్ రాజు అభినందించారు. ఈ సందర్భంగా ఎండీ కొండూరు భరత్‌కుమార్‌రెడ్డి రాజు విలేకర్లతో మాట్లాడుతూ అండర్–14 త్రోబాల్‌లో సమ్రత, అండర్ – 14 ఖోఖోకి రోహిత్, వి.దీక్షిత్, చంద్రికలు ఎంపికయ్యారన్నారు. చదువులతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వడం వల్లనే రాష్ట్రస్థాయిలో రాణించగలరన్నారు. సీఈఓ శంకర్‌రాజు మాట్లాడుతూ క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు ఉందన్నారు. శారీరక దృఢత్వం కలిగి ఉంటారన్నారు. ఇలాంటి ఎన్నో విజయాలు సాధించాలని ఆశిస్తున్నానన్నారు. ప్రిన్సిపాల్ విజయనిర్మల, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

అర్జీలను త్వరితగతిన పరిష్కరించండి

స్పందన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు



రైల్వేకోడూరు అర్బన్: పోస్టర్లు విడుదల చేస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు



రైల్వేకోడూరు: భూమిపూజ చేసి పనులు ప్రారంభిస్తున్న దృశ్యం

రైల్వేకోడూరు అర్బన్ : స్పందన కార్యక్రమంలో వచ్చే ప్రజా సమస్యల పట్ల త్వరితగతిన చర్యలు తీసుకుని సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు సోమవారం పేర్కొన్నారు. పట్టణంలోని తహసీల్దారు కార్యాలయంలో జరిగిన స్పందన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై పలు ప్రజా సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలపై అధికారులు దృష్టి పెట్టి త్వరితగతిన పరిష్కారం చూపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా స్పందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ లక్ష్యాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరం పనిచేయాలన్నారు.

ఎన్నో సంవత్సరాలుగా ఉన్న సమస్యకు పరిష్కారం

రైల్వేకోడూరు నియోజకవర్గంలోని వంద కుటుంబాల మొదలియార్ కులస్తులకు బీసీ – డీ కింద కుల ధృవీకరణ పత్రాలు రాకుండా ఇబ్బంది పడుతుంటే ప్రభుత్వవిప్ కొరముట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి సోమవారం మొదలియార్ కులస్తులకు బీసీ – డీ కింద కుల ధృవీకరణ పత్రాలను అందజేశారు. దీనితో వారందరూ హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వవిప్ కొరముట్లను ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

జగనన్నే మళ్లీ సీఎంగా ఎందుకు కావాలంటే

రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలి కార్యక్రమ పోస్టర్లను కొరముట్ల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం ప్రతి గడపకు అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రి ఎందుకు చేసుకోవాలో ప్రతి గడపకు నాయకులు, కార్యకర్తలు తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దారు రామ్మోహన్, డీఏఏబీ చైర్మన్ పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ధ్వజారెడ్డి, జెడ్పీటీసీ రత్నమ్మ, సుధాకర్‌రాజు, జిల్లా కో–ఆప్షన్ సభ్యులు వైఎస్ అన్వర్‌బాషా, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ రహదారులకు మహర్దశ

రైల్వేకోడూరు : వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక గ్రామీణ రోడ్లకు మహర్దశ వచ్చిందని ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని వెంకటరెడ్డిపల్లె గ్రామానికి ప్రధాన రహదారి నుంచి డీఎమ్‌ఎఫ్ నిధులు రూ.20 లక్షలతో నిర్మించే ఫార్మేషన్ రోడ్డుకు భూమి పూజ చేశారు. అలాగే ఉర్లగట్టుపోడు హరిజనవాడకు గడపగడప ప్రభుత్వంలో మాటిచ్చిన సందర్భంగా 70 సంవత్సరాలుగా ఉన్న రోడ్డు సమస్యలను పరిష్కరిస్తూ రూ. 5 లక్షలతో ఫార్మేషన్ రోడ్డు పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో పంజం సుకుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బరామరాజు, భరత్ కుమార్‌రెడ్డి, జిల్లా టూరిజం డైరెక్టర్ సుధాకర్‌రాజు, ఓజీ శ్రీనివాసుల రెడ్డి, సర్పంచ్‌లు హరిక్రిష్ణారెడ్డి, గోపీ, జెడ్పీటీసీ రత్నమ్మ, పట్టణ అధ్యక్షుడు సీహెచ్ రమేష్, ఎంపీటీసీలు మహేష్‌రెడ్డి, బండారు మల్లికార్జున, మాజీ ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, ఓబులరెడ్డి, ఆర్‌వి.రమణ, దమ్ము రఘు, మణి, ఎమ్.రమాకాంత్, చంద్రశేఖర్, సుబ్బయ్య, శివయ్య, విష్ణువర్ధన్ రెడ్డి, వైఎస్ కరీముల్లా, రెడ్డయ్య, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

ఓబులవారిపల్లె : రోడ్డు ప్రమాదంలో ఇటీవల గాయపడ్డ వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకుడు నారాయణ రెడ్డిని సోమవారం ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు బొమ్మవరం గ్రామంలోని నారాయణ రెడ్డి స్వగ్రామంలో పరామర్శించారు. ఆరోగ్యం, ప్రమాదానికి గల కారణాలు తదితర విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని నారాయణ రెడ్డికి ఎమ్మెల్యే తెలిపారు.

సమయానికి బస్సు సర్వీసులేవీ?

రామాపురం : కడప – రాయచోటి ప్రధాన రహదారిలో సకాలంలో బస్సు సర్వీసులు లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం, సాయంత్రం సమయంలో మండల కేంద్రం నుంచి రాయచోటి, కడప తదితర ప్రాంతాలకు వెళ్లేందుకు ప్రయాణికులు ఎక్కువ సంఖ్యలో ఉంటారు. కడప వైపు వెళ్లేందుకు రామాపురం, లక్కిరెడ్డిపల్లె, గాలివీడు, చక్రాయపేట, వీరబల్లి మండలాల నుంచి ప్రజలు మండల కేంద్రం నుంచి ప్రయాణాన్ని సాగిస్తారు. ఉదయం సమయంలో రద్దీకి తగ్గట్లు బస్సు సర్వీసులు లేకపోవడం పలు బస్సు సర్వీసులు మండల కేంద్రంలో నిలపకపోవడం అధికారులు, రైతులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని సకాలంలో ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా బస్సు సర్వీసులను నడపాలని ప్రయాణికులు కోరుతున్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి



హాజరైన విద్యార్థినీ విద్యార్థులు

రాయచోటి అర్బన్ : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలురకాల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆర్‌ఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రశాంత్ డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యల పరిష్కరించాలన్న డిమాండ్‌తో ఆర్‌ఎస్‌యూ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జీపు జాతా సోమవారం రాయచోటికి చేరుకుంది. మాసాపేట జెడ్పీ హైస్కూల్‌లో విద్యార్థులతో ఆయన సమావేశమై మాట్లాడారు. విద్యార్థులకు నాసిరకమైన భోజనాన్ని అందజేస్తున్నారంటూ చెప్పారు. రాష్ట్రంలో 38,500 ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉండడంతో విద్యార్థులకు నాణ్యతతో కూడిన విద్య అందడంలేదంటూ ఆరోపించారు. నాడు – నేడుతో పాఠశాలల్లో విద్యార్థులకు బాత్రూంలు, లెట్రిన్‌ల వసతులు కల్పించినప్పటికీ పలురకాల కారణాలతో వాటిని విద్యార్థులకు అందుబాటులో లేకుండా చేస్తున్నారంటూ ఆయన మండిపడ్డారు. కార్యక్రమంలో హరి, వీరాంజనేయులు, వంశీ, చంద్ర, చరణ్‌లు పాల్గొన్నారు.